విశాఖపట్నం
శుక్రవారం 26 డిసెంబర్ 2025

For a pure tomorrow..

# జయ జయహే

jayajayahey.in సంపుటి: 8 సంచిక: 337 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## నేటి నుంచి రైల్వే చార్జీల పెంపు అమలు

రైల్వేకు రూ. 600 కోట్ల అదనపు ఆదాయం లక్ష్యం



2



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ సతీమణి భారతి, తల్లి విజయమ్మతోపాటు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. జగన్‌ను విజయమ్మ ఆప్యాయంగా హత్తుకొని ముద్దాడారు. క్రిస్మస్ కేక్‌ను తినిపించారు.

## రూ. 10 నాణెం వస్తుందా?



నోటు రద్దు చేసే యోచన

నోటు, నాణెం ముద్రణ ఖర్చులపై బేరీజు

కసరత్తు చేస్తున్న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా

2

# స్ఫూర్తిదాయక మార్గదర్శి వాజ్‌పేయి

దేశ ప్రగతికి దిశానిర్దేశం చేసారు

ఎన్టీఆర్‌తో కలిసి యాంటీ కాంగ్రెస్‌కు బీజం

కవి హృదయుడు, రాజనీతిజ్ఞుడు

సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

అమరావతిలో వాజ్ పేయి విగ్రహావిష్కరణ





**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

ఆర్థిక సంస్కరణల తర్వాత దేశ ప్రగతికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ తీవ్రంగా కృషి చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. ఆయన చూపిన మార్గం సుపరిపాలన అని కొనియాడారు. దేశం మెచ్చే నాయకుడిగా చిరస్థాయిగా ప్రజల గుండెల్లో వాజ్‌పేయీ నిలిచిపోయారన్నారు. చరిత్ర తిరగరాసే నాయకత్వం వాజ్‌పేయీది, నాకు ఎప్పుడూ స్ఫూర్తినిచ్చే నేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్, వాజ్‌పేయీ ఇద్దరూ చాలా చనువుగా ఉండేవారని గుర్తు చేశారు. నేషనల్ ఫ్రంట్ ద్వారా యాంటీ కాంగ్రెస్‌కు ఎన్టీఆర్ బీజం వేశారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలను ప్రారంభించిన పీవీ నరసింహారావు మన తెలుగుబిడ్డ అన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత దేశ ప్రగతికి వాజ్‌పేయీ తీవ్రంగా కృషి చేశారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. నేడు అటల్ బీహారీ వాజ్ పేయ్ 101వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఘన నివాళు లర్పించారు. అమరావతిలోని వెంకటపాలెంలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ 13 అడుగుల కాంస్య విగ్రహాన్ని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి చంద్రబాబు ఆవిష్కరించారు.

విగ్రహం వద్ద చంద్రబాబు, శివరాజ్‌సింగ్ చౌహాన్ మొక్కలు నాటారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను పరిశీలించారు. మంగళగిరి వస్త్రాల ప్రత్యేకతలను చేనేతలు అక్కడి నేతలకు వివరించారు. అనంతరం ..మిగతా 2లో

# గీత దాటుతున్నారా..!



హద్దు మీరుతున్న రాజకీయ దుమారం

డిప్యూటీ స్పీకర్ రఘురామ, ఐపీఎస్ సునీల్ వ్యాఖ్యల వివాదం

చర్చానీయంశంగా మారిన బహిరంగ విమర్శలు

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

రాజకీయాల్లో సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ , అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మధ్య సాగుతున్న ఖాకీ వర్సెస్ ఖాదీ వార్ ఇప్పుడు పరాకాష్టకు చేరింది. ఒక ఐపీఎస్ అధికారి, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై బహిరంగంగా విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో మొదలైన పీవీ సునీల్ కుమార్ , రఘురామ కృష్ణరాజు మధ్య విభేదాలు ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగాయి. గతంలో రఘురామను సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలపై సునీల్ కుమార్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉండి విచారణను ఎదుర్కొంటున్నారు. అయితే, సోషల్ మీడియా వేదికగా సునీల్ కుమార్ నేరుగా రఘురామను లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. రఘురామను 420 అని సంబోధిస్తూ, ఆయనపై ఉన్న బ్యాంకు మోసం కేసుల్లో యావజ్జీవ శిక్ష పడటం ..మిగతా 3లో




## భీమవరం డిఎస్పీ జయసూర్య బదిలీ

పవన్ ఫిర్యాదు చేసిన రెండు నెలలకు వేటు

ఆయన స్థానంలో రఘువీర్ విష్ణు నియామకం

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**



పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ ఆర్.జి. జయసూర్యపై ఎట్టకేలకు బదిలీ వేటు పడింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా ఫిర్యాదు చేసిన దాదాపు రెండు నెలల తర్వాత ఈ బదిలీ జరగడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అక్టోబర్ నెలలో డీఎస్పీ వ్యవహారశైలిపై ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్, ఆయనపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డీజీపీని , జిల్లా ఎస్పీని ఆదేశించారు. తాజాగా జయ సూర్యను బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో రఘువీర్ విష్ణును నూతన డీఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డీఎస్పీ ..మిగతా 2లో



## చంద్రబాబుకు రిస్క్!

ఉపాధి హామీ పథకానికి నిధుల గండి

గతంలో రాష్ట్రం వాటా 10 శాతం

ఇప్పుడు తాజాగా

60 శాతా వాటా నిధులు చెల్లించాలి

ఖజానాకు గుదిబడంగా మారుతున్నఉపాధి పథకం

**(అమరావతి, జయజయహే)**

కేంద్రప్రభుత్వంలో టీడీపీ భాగస్వామి. పైగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వం విధాన పరంగా న్ తీసుకున్న నిర్ణయం ఓపెన్ డయాస్ మీద తప్పుబట్టలేని పరిస్థితి. కరాఖండిగా వ్యతిరేకించలేని సిచ్యువేషన్. అలా అని కొన్ని అంశాల విషయంలో సైలెంట్‌గా ఉంటే కుదిరే పని కాదు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వానికి అలాంటి సిచ్యువేషనే వచ్చిందట. ఉపాధి హామీ పథకంలో మార్పులు ఇటు ప్రభుత్వానికి, ..మిగతా 2లో

## కంబోడియా సైబర్ ముఠా గుట్టురట్టు



3

చేధించిన సీఐడీ అధికారులు

పశ్చిమ బెంగాల్‌లో అంతర్జాతీయ నేరస్తుడి అరెస్ట్

విశాఖ, బెంగాల్, ఒడిశా కేంద్రంగా సిమ్ బాక్స్ కేంద్రాలు

1400 సిమ్ కార్డుల స్వాధీనం

## బాధితురాలినే నిందితురాలు చేసిన దుర్మార్గ ప్రభుత్వం

గుమ్మడి సంధ్యారాణి పీఏ వేధింపుల కేసులో బరితెగింపు

ఇది రెడ్ బుక్ రాజ్యాంగానికి పరాకాష్ట

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి



2



## ఒడిశాలో ఎన్‌కౌంటర్

ప్రధాన కమాండర్ గణేశ్ హతం

ఉయికేపై రూ.5 లక్షల రివార్డు

40 ఏళ్లుగా దండకారణ్యంలో కీలక పాత్ర

3

# రూ.10 నాణెం వస్తుందా..?

### నోటు రద్దు చేసే యోచన
### నోటు, నాణెం ముద్రణ ఖర్చులపై బేరీజు
### కసరత్తు చేస్తున్న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**



ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి 10 రూపాయల నోట్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. చిన్న చిన్న అవసరాలకు ఈ పది రూపాయల నోట్ల ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. కిరాణ కొట్టు, కూరగాయల షాపు, ఆటో, బస్సులు ఇలా ఒక్కటేమిటి చాలా అవసరాలకు 10 రూపాయల నోట్లు చాలా ఉపయోగపడుతున్నాయి. ఉదయం పాల నుంచి మార్కెట్లో కూరగాయలు, నిత్యావసరాల కొనుగోళ్లలో పది రూపాయల నోట్ల ప్రాధాన్యత మామూలుది కాదనే చెప్పాలి. అయితే రానున్న రోజుల్లో ఈ పది రూపాయల నోట్లు కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే పది రూపాయల నోట్లకు బదులుగా రూ.10 నాణేలు అందుబాటులోకి వచ్చాయి. కానీ ఈ నాణేలు చెల్లవని గతం నుంచి చాలా సార్లు వదంతులు వచ్చాయి. ఈ నాణేలు చెల్లవని పుకార్లు రావడంతో చాలా మంది ఈ పది రూపాయల నాణేలను తీసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో వాటి చెలామణిలో తీవ్ర ఇబ్బందులు వచ్చాయి. రూ.10 నాణెం తయారీ కంటే 10 నోట్ల ముద్రణ తక్కువ ఖర్చవుతున్నా వాటి జీవిత కాలం తక్కువగా ఉండటంతో నోట్ల ముద్రణను ఆర్‌బీఐ నిలిపివేసినట్లు సమాచారం. వేయి రూ.10 నోట్లు ముద్రించడానికి ఆర్‌బీఐకి 966(ప్రతీ నోటుకు 1.01 రూ) రూపాయలు ఖర్చవుతుండగా. 10 నాణెం తయారీకి 5.54 రూపాయలు ఖర్చు అవుతున్నట్లు నివేదికల ద్వారా తెలుస్తోంది. నోట్ల ముద్రణకు ఖర్చు తక్కువ అవుతున్నప్పటికీ జీవితకాలం కూడా తక్కువగానే ఉంటుందట. అందుకే ఈ రూ.10 నోట్లు ఏడాదిలోపే శిథిలమవుతున్నాయట. కానీ ఈ పది రూపాయల నాణేలు మాత్రం జీవితకాలం పాడవకుండా ఉంటాయి. ఈ కారణంగా రిజర్వ్ బ్యాంకు కూడా నోట్ల ముద్రణ కంటే నాణేల ముద్రణకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ 10 రూపాయల నాణేలు చెల్లవనే వదంతులపై కూడా ఆర్‌బీఐ కీలక ప్రకటన చేసింది. ఈ 10 రూపాయల నాణేలను తీసుకునేందుకు ఎవరైనా నిరాకరిస్తే వారిపై ఫిర్యాదు చేయవచ్చని, సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లను సోషల్ మీడియా ద్వారా, బ్యాంకులలో కూడా ప్రదర్శించారు. వదంతులకు గురైన పాత రూ.10 నాణాలతో పాటు, గత ఏడాది కొత్త రూ.10 నాణాలను కూడా ఆర్‌బీఐ విడుదల చేసింది. రూ.10 నోట్ల కొరత కారణంగా ప్రస్తుతం రూ.10 నాణాల పట్ల మార్కెట్లో తిరస్కరణ ఉండటం లేదని పలువురు అంటున్నారు. జనాల్లో అవగాహన రాడంతో ఇప్పుడు మార్కెట్లో ఈ నాణేలు చెల్లుబాటు అవుతున్నాయి.

# బాధితురాలినే నిందితురాలు చేసిన దుర్మార్గ ప్రభుత్వం

**విశాఖపట్నం: జయ జయహే**

కూటమి పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ శూన్యమని వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... బాధితురాలినే నిందితురాలు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం అత్యంత దుర్మార్గానికి పాల్పడిందని మండిపడ్డారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఏ వేధింపుల కేసులో బాధితురాలిని అరెస్టు చేయడం ప్రభుత్వ బరితెగింపునకు నిదర్శనమని.. ఇది రెడ్ బుక్ రాజ్యాంగానికి పరాకాష్ట అని ఆమె తేల్చి చెప్పారు. తనకు అన్యాయం జరిగిందని ఒంటరి మహిళ పోలీసుల్ని ఆశ్రయిస్తే... వారు మాత్రం మంత్రి సంధ్యారాణి డైరెక్షన్ లో విచారణ చేయడం ముమ్మాటికీ అధికార దుర్వినియోగమేనని స్పష్టం చేశారు. అధికార పార్టీ కార్యకర్తల్లా పచ్చ చొక్కాలు వేసుకోవడం ద్వారా... పోలీసులు తమ వ్యవస్థ సిగ్గుతో తలదించుకునేలా వ్యవహరించారని మండిపడ్డారు. మహిళల పాలిటి శాపంగా మారిన మంత్రి సంధ్యారాణి వ్యవహారంతో, కూటమి పాలనలో మహిళలకు రక్షణలేదన్న విషయం స్పష్టమైందన్నారు. ఇక మహిళలను వేధిస్తే అదే ఆఖరి రోజన్న సీఎం చంద్రబాబు, మహిళలపై చేయి వేస్తే తాట తీస్తానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు తమ కేబినెట్ సహచరి పీఏ వేధిస్తే ఏం చర్యలు తీసుకున్నారని నిలదీశారు. ఇప్పటికైనా బాధితుడుని అరెస్టు చేసి.. బాధిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైయస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణ జరిపి, నిందితుడుతో పాటు ఆతడికి సహకరించిన పోలీసులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

**రెడ్ బుక్ రాజ్యాంగానికి పరాకాష్ట...**

మీ పీఏ వేధిస్తున్నారంటూ బాధిత మహిళ తన ఆవేదనను నేరుగా మంత్రి దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకపోవడంతో.. పోలీసులు ఫిర్యాదు చేయడంతో పాటు మీడియా ముందుకు కూడా వచ్చి తన కష్టాన్ని చెప్పుకున్నారు. బాధితురాలికి అండగా నిలబడాల్సిన



మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి.. ఆ పని చేయకుండా తన పీఏకు అండగా నిలబడ్డారు. ఇది సిగ్గుపడాల్సిన విషయం. ఒక బాధిత మహిళ తన కష్టాన్ని ధైర్యంగా బయటకు వచ్చి... నేరుగా మంత్రికే చెప్పుకున్నా న్యాయం జరగడం లేదంటే.. ఈ రాష్ట్రంలో భవిష్యత్తులో ఏ మహిళైనా బయటకు వచ్చి తన కష్టాన్ని చెప్పుకోవడానికి ముందుకు వస్తారా? ఈ రాష్ట్రంలో పోలీసులు ఖాకీ చొక్కాలు ధరించడం మానేసి... పచ్చ చొక్కాలు వేసుకుంటూ.. తెలుగుదేశం పార్టీకి అనుబంధ సంస్థలుగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారంలో పోలీసులు సిగ్గుతో తలదించుకోవాలి. సీనియర్ ఐపీఎస్ అధికారులు, మహిళా పోలీసు ఉన్నతాధికారులు ఆలోచన చేయాలి. ఈ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగానికి చోటు లేదా?

ఒక మహిళగా, బాధ్యతగల మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రిగా ఉండాల్సిన సంధ్యారాణి మహిళల పాలిట శాపంగా మారారు. ఈ రాష్ట్రంలో మహిళా హెూం మంత్రిగా ఉన్నా.. ఒక బీసీ మహిళా ప్రభుత్వ ఉద్యోగికి అన్యాయం జరుగింది. ఆమెపైనా అక్రమకేసులు పెట్టి జైల్లో పెట్టడం దారుణం.

**సీఎం, డిప్యూటీ సీఎం సహా ప్రభుత్వానికే సిగ్గుచేటు..**

మా ప్రభుత్వ హయాంలో ఎవరైనా మహిళలను కన్నెత్తి చూసినా, చేయి వేసినా వారికి అదే ఆఖరి రోజు అన్న సీఎం చంద్రబాబు మాటలు కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి.

మీ కేబినెట్ సహచరి పీఏ నేరుగా మహిళపై వేధింపులకు దిగితే చర్యలు లేవు సరికదా.. బాధితురాలినే నిందితురాలి చేయడం అత్యంత అమానుషం. నాలుగో సారి ముఖ్యమంత్రి అని చెప్పుకునే మీ పాలనలో ఇలా జరగడం మీక్కూడా సిగ్గుచేటు.

మహిళలపై చేయి వేస్తే తాటతీస్తా, తోలు తీస్కా అంటూ పెద్ద పెద్ద స్టేట్ మెంట్లు ఇచ్చే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ .. ముగ్గురు పిల్లలతో ఒక ఒంటరి బాధిత మహిళ తనకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగుతున్నా.. మీరు ఎవరి తాట తీశారు? మీ అసమర్థ ప్రభుత్వంలో చివరకు బాధితురాలి తాట తీశారా? మీరు ఏం చేస్తున్నారు? పోలీసులను ఇంత దారుణంగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలకే ఉపయోగిస్తున్న పరిస్థితి అనేక సందర్భాలలో కనిపిస్తోంది. తాజాగా కదిరిలో ఓ గర్భిణీపై దాడి చేశారని ఒక వ్యక్తిని అరెస్టు చేసి... విపరీతంగా వేధించారు. అతడిని వైయస్సార్సీపీ కార్యకర్తగా భావించి వేధిస్తే.. సదరు వ్యక్తి జనసేన కార్యకర్త అని తేలింది. వైయస్సార్సీపీ కార్యకర్తగా భావించి తక్షణమే అతడ్ని అరెస్టు చేసి, వేధించారు. ఇప్పుడు కాదని తేలడంతో మౌనంగా ఉన్నారు. ఇదే ఉత్సాహం బాధిత మహిళను బెదిరించి, వేధించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఏ వ్యవహారంలో ఎందుకు లేదు? అతడి మీద చర్యలు ఎందుకు తీసుకోలేదు? టీడీపీ కార్యకర్త అయితే ఎలాంటి తప్పు చేసినా వారికి అండగా నిలబడతారా? కూటమి ప్రభుత్వంలో మేం తప్పు చేసినా మాకు శిక్షలుండవు, అరెస్టులుండవు, మంత్రులు, ఎమ్మెల్యేలు మమ్మల్ని రక్షిస్తారన్న ధైర్యంతో ఉన్నారు. ఇది అత్యంత దురదృష్టకరం. అందుకే మహిళలమీద నిర్భయంగా అరాచకాలు తెగబడుతున్నారు.

# స్ఫూర్తిదాయక మార్గదర్శి వాజ్‌పేయి

మొదటి పేజీ తరువాయి...

నేతలు వాజ్‌పేయి ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, సత్యకుమార్ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సుపరిపాలన సభలో సీఎం మాట్లాడారు. పాలనకు కొత్త దిశ చూపిన మహానేత : రాజకీయాల్లో అజేయమైన అధ్యాయం అటల్ బిహారీ వాజ్‌పేయి అని చంద్రబాబు అన్నారు. తన పేరుకు తగినట్టే దేశ సేవలో అచంచల సంకల్పంతో నిలిచిన నాయకుడని కొనియాడారు. రాజనీతిజ్ఞుడిగా అరుదైన గౌరవం, కవిగా హృదయానికి చేరువయ్యే భావప్రకటనలు, సమ్మతి నిర్మాణంలో అపూర్వ నైపుణ్యం అటల్ జీ ప్రత్యేకతలుగా పేర్కొన్నారు. దేశ భద్రతను బలోపేతం చేసి, పాలనకు కొత్త దిశ చూపిన మహానేత అని అన్నారు. అయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కడం అదృష్టమని సీఎం అన్నారు. ఆయన జ్ఞానం, వినయం, నిష్కల్మషమైన విలువలు తరతరాలకు మార్గదర్శకమన్నారు. అటల్ జీ మాటలు, కార్యాచరణలతో అనేక తరాలను ప్రేరేపించారని తెలిపారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన మార్గదర్శక, పరివర్తనాత్మక సేవలు చిరస్మరణీయమని చంద్రబాబు కొనియాడారు.

“ప్రజా రాజధాని అమరావతిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించాం. అమరావతి ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు రాజధానికి ఇచ్చారు. రైతులు భూములు ఇచ్చినందునే ఇవాళ అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. భారతదేశం గర్వించే నాయకుడు, అరుదైన నేత వాజ్‌పేయి. ఈనెల 11 నుంచి అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ప్రారంభించారు. 26 జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయి విగ్రహాలు పెట్టాలని కోరారు. అందరూ కలిసి పనిచేసి ఒక చరిత్ర సృష్టించారు. అమరావతిలో వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం. వాజ్‌పేయి చేసిన పనులు శాశ్వతంగా ప్రజలకు గుర్తుండేలా స్మృతివనం ఏర్పాటు చేస్తాం. మోదీ ఆధ్వర్యంలో డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా నిర్వహించుకుంటున్నాం” అని చంద్రబాబు తెలిపారు. అప్పుడు సైబరాబాద్, ఇప్పుడు అమరావతి. ఆరోజు హైటెక్ సిటీతో ప్రారంభమైంది. క్వాంటం వ్యాలీతో అమరావతి ప్రారంభమవుతోంది. అప్పుడు హైటెక్ స్పీడ్, ఇప్పుడు క్వాంటం స్పీడ్. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ వంటి అనేక అంశాల్లో మోదీ సహకరిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్నివిధాలా సహాయం చేస్తోంది. సంపద సృష్టించి ఉద్యోగాలు కల్పించాలంటే పీపీపీ విధానం మేలని చూశాం. ఒక ఎయిర్‌పోర్టు నిర్మించామంటే ప్రైవేటు వ్యక్తులది కాదు, వాళ్లు నిర్వహిస్తారు. 20 లేదా 30 ఏళ్లు నిర్వహించి మళ్లీ ప్రభుత్వానికి అప్పగిస్తారు” అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

కాలేజీలు పెట్టినవాళ్లను జైల్లో పెడతానంటారా? : ఒకప్పుడు నాయకులు ఎంతో గౌరవంగా ఉండేవాళ్లని చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వస్తే కాలేజీలు పెట్టినవాళ్లను జైల్లో పెడతానంటారా? అని ప్రశ్నించారు. అభివృద్ధి చేసేవాళ్లను జైలులో పెడతారా? సరైన పద్ధతేనా? అని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొందరు చేస్తోన్న చిల్లర రాజకీయాలు చూస్తే బాధేస్తుంటుందన్నారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా పీపీపీ విధానం, అభివృద్ధి ఆగదన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇప్పించేలా ప్రయత్నాలు చేస్తున్నాం, ఎన్టీఆర్‌కు తప్పకుండా భారతరత్న తెచ్చేలా కృషిచేస్తామని స్పష్టం చేశారు.

“అబ్దుల్ కలాం, వాజ్‌పేయి లాంటి నాయకులు స్ఫూర్తిగా నిలిచారు. కొంతమంది నాయకులు దేశం కోసమే ఆలోచిస్తారు. కొంతమంది నాయకులు స్వార్థం కోసం ఆలోచిస్తూ ఉంటారు. దేశం మెచ్చే నాయకుడు వాజ్‌పేయి, భారతీయుల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వాజ్‌పేయి చూపించిన మార్గం సుపరిపాలన. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ దేశం కోసం ఆలోచించారు. ఇప్పుడు నరేంద్రమోదీ దేశం కోసం ఆలోచించారు. నేను నా తెలుగుజాతి కోసం ఆలోచిస్తున్నా. దేశాన్ని ప్రథమస్థానంలో నిలబెట్టేందుకు మోదీ కృషిచేస్తున్నారు. నేను తెలుగు రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తీసుకుంటాను.” అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. పార్టీలు, ప్రభుత్వాలు కాదు దేశమే ప్రథమమన్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. 1971లో భారత్-పాక్ యుద్ధం సమయంలో ఇందిరాగాంధీ ప్రభుత్వానికి బలమైన మద్దతుగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఇప్పటి ప్రతిపక్షం ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశం వెన్నంటి ఉండాల్సింది పోయి మోదీ లక్ష్యంగా విమర్శలు చేస్తూ దేశాన్ని బలహీనపరిచే చర్యలకు పాల్పడిందని ఆక్షేపించారు. 1998లో %చీణా% ప్రభుత్వం ఏర్పడ్డాక వాజ్‌పేయి-చంద్రబాబు భాగస్వామ్యం దేశంలో అద్భుతాలు సృష్టించిందని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి మోదీ-చంద్రబాబు మధ్య అలాంటి భాగస్వామ్యమే. దేశాన్ని ముందుకు నడుపుతోందన్నారు.



## నేటి నుంచి రైల్వే చార్జీల పెంపు అమలు

### రైల్వేకు రూ. 600 కోట్ల అదనపు ఆదాయం లక్ష్యం

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

భారతీయ రైల్వే ప్రయాణికులకు షార్ట్ షాక్ ఇచ్చింది. పెరిగిన రైల్వే ఛార్జీలు శుక్రవారం నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, సామాన్య ప్రయాణికులకు భారం కలగకుండా సబర్బన్ సర్వీసులు, నెలవారీ సీజన్ టికెట్ ధరలలో ఎటువంటి మార్పు చేయలేదని విశాఖ రైల్వే అధికారులు గురువారం తెలిపారు. 215 కిలోమీటర్ల లోపు ప్రయాణించే సాధారణ తరగతి ప్రయాణికులకు ఛార్జీలు యథాతథంగా ఉంటాయి. 215 కిలోమీటర్లు దాటిన ప్రయాణాలకు కిలోమీటరుకు ఒక పైసా చొప్పున అదనంగా వసూలు చేయనున్నారు. మెయిల్ , ఎక్స్‌ప్రెస్ రైళ్లలో 215 కిలోమీటర్ల పైబడిన ప్రయాణాలకు కిలోమీటరుకు రెండు పైసల చొప్పున ఛార్జీలను పెంచారు. ఈ స్వల్ప పెంపు ద్వారా భారతీయ రైల్వేకు సుమారు రూ.600 కోట్లు అదనపు ఆదాయం సమకూరనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# చంద్రబాబుకు రిస్క్!

మొదటి పేజీ తరువాయి...

అటు సీఎం చంద్రబాబుకు రిస్క్‌గా మారబోతోందట. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో పాటు నిధుల వాటాను సవరిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం ఏపీ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు తీవ్ర సమస్యగా మారనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఎంజీఎన్ ఆర్ ఈజీఏ కింద ప్రత్యేక చట్టం ద్వారా వలసల నివారణకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. పాధికి గ్యారెంటీ కల్పిస్తూ యూపీఏ ప్రభుత్వ హయాంలో ఈ చట్టం తెచ్చారు. గత పదకొండేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని అమలు చేస్తూ వచ్చింది. అయితే లేటెస్ట్‌గా జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఉపాధి హామీ చట్టాన్ని సమూలంగా మార్చేసింది కేంద్ర ప్రభుత్వం. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న స్కీమ్‌ను మారుస్తూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్‌గా పేరు పెట్టింది కేంద్రం. ఇలా పేరు మార్చడమే కాదు ..కేంద్రం రిలీజ్ చేసే నిధులను భారీగా తగ్గించేసింది. ఇప్పటివరకు ఈ స్కీమ్ కింద కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం వాటా సమకూర్చేవి. అయితే ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన సవరణలతో కేంద్రం వాటా 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గిపోనుంది.

సేమ్‌టైమ్ రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటా కింద 40 శాతం భరించాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకం చట్ట సవరణపై రాజకీయ దుమారం రేపుతోంది. అయితే కేంద్రం చేసిన మార్పులపై దేశవ్యాప్తంగా ఎలాంటి చర్చ జరుగుతున్నా, ఏపీలో మాత్రం సీఎం చంద్రబాబుకు మాత్రం తీవ్ర నష్టమన్న టాక్ వినిపిస్తోంది. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ఫేస్ చేస్తున్న ఆర్థిక సమస్యలకు తోడుగా ఉపాధి హామీ పథకం కింద వచ్చే నిధులు తగ్గే అవకాశం ఉంది. పైగా రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడనుంది. స్టేట్ గవర్నమెంట్ షేర్ ఇవ్వకుంటే..రాష్ట్రంలో ఉపాధి కింద జరిగే పనులు ఆగిపోనున్నాయా? ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో కేంద్రం తగ్గించిన వాటాను రాష్ట్రం భర్తీ చేయడం సాధ్యమా.? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేంద్రం ఇచ్చే వాటా 30శాతం తగ్గి..రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా 30శాతం భారం పడితే..కూలీలకు ఉపాధి తగ్గడంతో పాటు సకాలంలో బిల్లుల చెల్లింపు సవాల్‌గా మారే అవకాశం ఉందని అంటున్నారు. అభివృద్ధిపైనా ఎఫెక్ట్ చూపించే ప్రమాదం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఏపీలో కూడా ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాలువలు, గోశాలలు వంటి పనులు జరుగుతున్నట్లు చెబుతున్నారు. కేంద్రం చేసిన సవరణతో ఈ నిధుల విడుదలలో భారీగా తేడా వచ్చే అవకాశం ఉంది. కేంద్రంపై భారం తగ్గి..రాష్ట్ర ప్రభుత్వంపై బర్డెయిన్ పడితే..ఇక్కడ నిధుల కొరత ఉండటంతో అభివృద్ధి పనులు నెమ్మదిగా కొనసాగే పరిస్థితి రావొచ్చు. ఉపాధి హామీ స్కీమ్‌పై కేంద్రం చేసిన సవరణతో సీఎం చంద్రబాబు రెండు విధాలుగా నష్టపోయే ప్రమాదం ఉందన్న టాక్ వినిపిస్తోంది. ఉపాధి కల్పనలో తేడా వస్తే కూలీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుంది. అభివృద్ధి పనులు చేపట్టలేకపోతే సీఎం చంద్రబాబుకు రిస్క్ తప్పేలా లేదు. అయితే కేంద్రం నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడటం ఖాయం. అలా అని సీఎం చంద్రబాబు బహిరంగం తప్పుబట్టలేని పరిస్థితి. అయితే మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ స్కీమ్‌ను యథావిధిగా అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తామంటూ వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ లీడర్లు ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్రం డెసిషన్‌తో ఎదురయ్యే సవాళ్లను చంద్రబాబు ఎలా ఫేస్ చేస్తారో చూడాలి మరి.

# భీమవరం డీఎస్పీ జయసూర్య బదిలీ

మొదటి పేజీ తరువాయి...

జయసూర్యపై ప్రధానంగా మూడు ఆరోపణలు వచ్చాయి. భీమవరం పరిధిలో భారీగా పేకాట శిబిరాలు నిర్వహించేవారికి ఆయన వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, దీనికి ప్రతిగా నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారని జనసేన నాయకులు పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే, పోలీసు పరిధిలోకి రాని సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటూ కొందరి పక్షాన వ్యవహరిస్తున్నారని, కూటమిలోని కీలక నేతల పేర్లను వాడుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నది పవన్ కళ్యాణ్ ప్రధాన ఆరోపణ. శాంతి భద్రతల పరిరక్షణలో డీఎస్పీ విఫలమయ్యారని డిప్యూటీ సీఎం అప్పట్లో బహిరంగంగానే విమర్శించారు. పవన్ కళ్యాణ్ ఫిర్యాదు చేసిన వెంటనే బదిలీ జరగకపోవడానికి తెర వెనుక రాజకీయ సమీకరణాలు ఉన్నట్లు తెలుస్తోంది. డీఎస్పీ జయసూర్యకు టీడీపీకి చెందిన ఒక కీలక నాయకుడు, ముఖ్యంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మద్దతుగా నిలిచారు. డీఎస్పీకి మంచి ట్రాక్ రికార్డు ఉందని, జూద శిబిరాలపై ఆయన కఠినంగా ఉండటం వల్లే కొందరు కావాలని ఆరోపణలు చేస్తున్నారని రఘురామ అప్పట్లో వ్యాఖ్యానించారు. కూటమిలోని ఇద్దరు ముఖ్య నేతల మధ్య భిన్నాభిప్రాయాలు రావడంతో ప్రభుత్వం ఈ విషయంలో ఆచితూచి అడుగువేసింది. విచారణ నివేదిక వచ్చే వరకు వేచి చూడటం వల్ల బదిలీ ప్రక్రియ ఆలస్యమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతానికి జయసూర్యను భీమవరం నుంచి బదిలీ చేసిన ప్రభుత్వం, ఆయనకు ఎక్కడా స్పష్టమైన పోస్టింగ్ ఇవ్వలేదు. ప్రస్తుతం ఆయనను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఆయనపై వచ్చిన ఆరోపణలపై శాఖాపరమైన విచారణ ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం. సంక్రాంతి పండుగ వేళ గోదావరి జిల్లాల్లో జూద శిబిరాలు, కోడిపందాలు జోరుగా సాగే అవకాశం ఉన్నందున, పవన్ కళ్యాణ్ పట్టుబట్టి మరీ ఈ బదిలీ చేయించినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.



# క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ మహిళలకు కంబాల పట్టు చీరలు పంపిణీ

**గోకవరం (జయ జయహే)**

కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ మహిళలకు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ చేసారు. కంబాల శ్రీనివాసరావుకి గ్రామస్తులు, మహిళలు బాణసంచా కాల్పులతో, పూలు జల్లుతూ, ఘన స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 75 మంది క్రైస్తవ మహిళలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతా, రాజకీయాలకు అతీతంగా పేదలకు తాను నిరంతరం సేవ చేస్తూ ఉంటానని అన్నారు. మొదట మనమందరం మనుషులమని, తర్వాతే కులమతాలని అన్నారు. ప్రతి ఒక్కరు అన్నదమ్ముల్ల కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ అంటే హిందువుల పార్టీ కాదని, భారతీయులందరికీ పార్టీ అని, ఇందులో అన్ని మతాలు, కులాలు ఉన్నాయన్నారు. తనకు అందరు సమానమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# కన్స్యూమర్ రైట్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా నైదాన నాని

**విశాఖపట్నం (జయ జయహే)**

నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా నైదాన నాని యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ వైద్య విభాగం చైర్మన్ డాక్టర్ మారేళ్ళ ప్రసాద్ వైస్ ఛైర్మన్ దాడి సత్యనారాయణ శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా నాని యాదవ్ మాట్లాడుతూ, కార్పొరేట్ దోపిడీ, ప్రైవేట్ ఆసుపత్రుల అక్రమాలు, ప్రజలను మభ్యపెట్టే వ్యాపార విధానాలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. వినియోగదారుల హక్కుల చట్టాన్ని బలంగా అమలు చేయిస్తూ, అవసరమైతే ఉద్యమాల స్థాయిలో పోరాటాలకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.



# ప్రాచీన కళలకు కంబాల శ్రీనివాసరావు ప్రోత్సాహం

**కోలాటం గజ్జ పూజ కార్యక్రమానికి 1,50,000 రూపాయలు విరాళం**

**గోకవరం జయ జయహే ప్రతినిధి**

గోకవరం డ్రైవర్స్ కాలానికి చెందిన పలువురు మహిళలు మన ప్రాచీన కాలం నాటి అద్భుతమైన కళలో ఒకటైన కోలాటం నృత్యాలను నేర్చుకుంటున్నారు. కోలాటం నేర్చుకున్న అనంతరం గజ్జపూజ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి సహాయం అందించాలని, డ్రైవర్ కాలనీకి చెందిన పలువురు మహిళలు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి ఇటీవలే కోరారు. స్పందించిన ఆయన మన ప్రాచీన కళలను ప్రోత్సహించాలని సంకల్పంతో వారికి 1,50,000 రూపాయలు విరాళం ప్రకటించారు. ఆ విరాళం చెక్ ను గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు, కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత, మనందరిపై ఉందన్నారు. వాటి ప్రోత్సాహానికి తాను ఎల్లప్పుడు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు.

# రంగానాడు కార్యక్రమంకు టిప్యాక్ మద్దతు

**మోహన్ కుమార్ గంటెడా**

**విశాఖపట్నం (జయ జయహే)**



పేద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోశం తన ప్రాణాలు అర్పించిన చరిత్ర కారుడు, స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 26 న విశాఖపట్నం లో నిర్వహిస్తున్న రంగానాడు భారీ బహిరంగ సభ విజయవంతం అవ్వాలని రాష్ట్ర తూర్పుకాపు యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, జాతీయ మానవ హక్కులు మండలి రాష్ట్ర కోఆర్డినేటర్, టిప్యాక్ అధ్యక్షులు మోహన్ కుమార్ గంటెడా పిలుపు నిచ్చి పూర్తి మద్దత్తు పలికారు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం కాపు సమాజంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికిన ఒక చారిత్రక ఘట్టం జరిగింది, కాపునాడు పేరుతో తొలి భారీ సభను దివంగత వంగవీటి మోహన రంగారావు నిర్వహించారు, ఇప్పుడు అదే స్ఫూర్తితో విశాఖపట్నం వేదికగా 'రంగా నాడు' పేరిట కుల మతాలకు అతీతంగా గాదె బాలాజీ శారద్యం లో రాధ రంగా రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం ఇప్పుడు రాష్ట్రం మొత్తం ఆసక్తిగా నెలకొంది అని మోహన్ కుమార్ తెలియచేసారు.



# తిరుపతి గోశాలకు సంవత్సరానికి సరిపడా గడ్డి నిల్వలు

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**గోకవరం (జయ జయహే)**

తిరుమల తిరుపతి గోశాలకు సంవత్సరానికి సరిపడా గడ్డిని నిల్వ చేయడమే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నామని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలం ఇటుకాయల పల్లి గ్రామంలో ఆరు లారీలతో కూడిన ఎండిగడ్డని గురువారం నాడు తిరుమల తిరుపతి దేవస్థాన గోశాలకు తరలించేందుకు ఎమ్మెల్యే నెహ్రూ జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటివరకు 26 లారీల పశుగ్రాశం (ఎండు గడ్డిని) తిరుమల తిరుపతి దేవస్థాన గోశాలకు తరలించామన్నారు. ఈ సీజన్లో సుమారు 50 లారీల గడ్డిని సేకరించడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరానికి సరిపడా గడ్డి నిల్వ లను గోశాలకు అందించి గోమాతలకు సేవ చేసుకోవడమే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతున్నమన్నారు. రైతుల సహకారంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, శ్రీ శ్రీనివాస సేవా ట్రస్ట్ సంయుక్తంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, గోకవరం మండల కన్వీనర్ పిల్లా అర్జున సారధి, మంగరౌతు రామకృష్ణ, దాసరి తమ్మన్న దొర, మోపర్తి కృష్ణ, మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, తంటికొండ దేవస్థానం చైర్మన్ అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము, కమ్మిల చిట్టిబాబు, చింతల రవి కాంత్, పోసిన ప్రసాద్, నాగం వేంకటపతి, మండిగ గంగాధర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వడ్డాదిలో సోలార్ లైట్లు ఏర్పాటు

**బుచ్చియ్యపేట జయ జయహే**

మండలంలోని వడ్డాదిలో గురువారం సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ సిఫారసు మేరకు కడప వైసిపి రాజ్యసభ ఎంపీ మేడా రఘునాథరెడ్డి తన ఎంపీ గ్రాంట్ నుండి రూ. 15 లక్షలు నిధులు విడుదల చేశారు. వీటిలో రూ. 10 లక్షలతో కొండెంపూడిలో స్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మాణానికి కేటాయించారు. మిగిలిన రూ. 5లక్షలతో వడ్డాదిలో రైతులు పొలాలకు వెళ్లే వివిధ రహదారు లలో సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, జడ్పీటీసీ దొండా రాంబాబు ఆధ్వర్యంలో వడ్డాది కస్పా రోడ్డు, స్మశాన వాటికలు వద్ద 20 సోలార్ లైట్లు బిగించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి గుడివాడ సహకారంతో వైసీపీ రాజ్యసభ ఎంపీల నుండి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు జోగా కొండబాబు, స్థానిక వార్డు సభ్యులు గుమ్మడి ప్రసాదు, బొబ్బరి ఈశ్వరరావు, మురళి, వైసీపీ నేతలు మస్తాన్, తురాయి మనోహర్, బైన సన్యాశిరావు, ఎస్. కొండబాబు, గండిబోయిన శ్రీను, తదితరులు, పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు

**బుచ్చయ్యపేట జయ జయహే**



ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న స్నేహితురాలి కుటుంబానికి తన చిన్ననాటి మిత్రులు అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్నారు. వడ్డాది శ్రీ కేఏడి జడ్పీ హైస్కూల్లో 1998-99లో టెన్త్ పూర్తి చేసిన కే. అప్పారావమ్మ భర్త కరుణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అప్పారావమ్మతో కలసి టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు స్పందించి రూ. 45,500లు వైద్య ఖర్చుల నిమిత్తం సమకూర్చారు. గురువారం వడ్డాదిలో అప్పారావమ్మ కుటుంబాన్ని పరామర్శించి సంబంధిత నగదును అందజేశారు. స్నేహితురాలికి ధైర్యం చెప్పి ఆమె భర్త త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల దొండా రమేష్, ఎస్ వెంకట్, వి కిషోర్, తమ్ము నాయుడు, కొండబాబు ఎమ్ ఎమ్ నాయుడు, ఏ. నానాజీ పాల్గొన్నారు.



# 30న రామతీర్థంలో గిరి ప్రదక్షిణ

**భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి: రామతీర్థం సేవా పరిషత్ పిలుపు**

**నెల్లిమర్ల: (జయ జయహే)**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 30వ తేదీన రామతీర్థంలో గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్టు రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకులు జ్యోతిప్రసాద్ తెలిపారు. సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో ప్రతీ ఏటా జరిగే గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ఈసారీ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. రామతీర్థం ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి 7.30 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనాలు వుంటాయని, శ్రీరామస్వామి వారి దర్శనం చేసుకోవచ్చునని చెప్పారు. తర్వాత కొండ మెట్ల వద్ద మెట్లోత్సవం నిర్వహించి, గిరిప్రదక్షిణ ప్రారంభమవుతుందని తెలిపారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ ప్రధాన కార్యదర్శి తిరుమరెడ్డి శ్రీనివాసరావు, అర్చకులు నరసింహాచార్యులు, కిరణ్, గోపాలం, సూపరెంటెండెంట్ రామారావు పాల్గొన్నారు.



# ఒడిశాలో ఎన్‌కౌంటర్

**ప్రధాన కమాండర్ గణేశ్ హతం**

**ఉయికేపై రూ.5 లక్షల రివార్డు**

**40ఏళ్లుగా దండకారణ్యంలో కీలక పాత్ర**

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

ఒడిశా పోలీసులు, భద్రతా దళాలు క్రిస్మస్ రోజున ఒక పెద్ద ఆపరేషన్‌లో మావోయిస్ట్ సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఒడిశాలో మావోయిస్ట్ కార్యకలాపాల ప్రధాన కమాండర్ ఉయికే గణేష్‌ను హతమార్చారు. 69 ఏళ్ల గణేష్ ఉయికేపై రూ. ఐదు కోట్లు రివార్డ్ ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం నలుగురు మావోయిస్టులు మరణించారు, వీరిలో ఇద్దరు మహిళా క్యాడర్లు ఉన్నారు. ఒడిశా పోలీసుల నక్సల్ ఆపరేషన్స్ డీఐడీ సింగ్ మాట్లాడుతూ, 'ఒడిశా స్పెషల్ ఫోర్స్ ఎస్ ఓజీ , సీఆర్పీఎఫ్ ,బీఎస్ ఎఫ్ సంయుక్త బృందాలు ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఒడిశాలోని కంధమాల్ జిల్లా, గంజాం జిల్లా సరిహద్దుల్లో ఉన్న రాంపా అడవుల్లో గణేష్ ఎన్‌కౌంటర్ జరిగింది. గత 40 సంవత్సరాలుగా గణేష్ మావోయిస్టు సంస్థలో చురుకుగా పనిచేస్తున్నాడు. దండకారణ్య ప్రాంతంలో స్థానిక స్థాయిలో మావోయిస్టు సంస్థను బలోపేతం చేయడంలో, భద్రతా బలగాలపై తీవ్రమైన దాడులకు ప్లాన్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గణేష్ బీఎస్సీ డిగ్రీ చేసిన తర్వాత అడవి బాట పడ్డాడు. ప్రస్తుతం అతను ఒడిశా రాష్ట్ర బాధ్యతలు చూస్తున్న మావోయిస్టు కేంద్ర కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు. వివిధ రాష్ట్రాల్లో అతనిపై ఐదు కోట్ల రూపాయలకుపైగా రివార్డు ఉంది. గణేష్ తెలంగాణలోని నల్గొండ జిల్లా పులిమెల గ్రామానికి చెందినవాడు. మావోయిస్టుల అగ్రశ్రేణి కేంద్ర కమిటీలో సభ్యుడైన గణేష్ ఉయికే మరణం మావోయిస్టు సంస్థకు ఒక పెద్ద దెబ్బ. ఈ ఎన్‌కౌంటర్‌పై సోషల్ మీడియాలో స్పందించారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. ఒడిశాలో మావోయిస్టులను ఏరివేశామని ప్రకటించారు. మార్చి 31 నాటికి మావోయిస్టుల చాప్టర్ క్లోజ్ అవుతుందని పునరుద్ఘాటించారు.

# కంబోడియా సైబర్ ముఠా గుట్టురట్టు

**చేధించిన సీఐడీ అధికారులు**

**పశ్చిమ బెంగాల్‌లో అంతర్జాతీయ నేరస్తుడి అరెస్ట్**

**విశాఖ, బెంగాల్, ఒడిశా కేంద్రంగా సిమ్ బాక్స్ కేంద్రాలు**


**1400 సిమ్ కార్డుల స్వాధీనం**

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

కంబోడియా దేశం నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా నెట్ వర్క్ ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. ఏపీలోని విశాఖపట్నంతో పాటు బెంగాల్, ఒడిశా కేంద్రంగా నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు చెందిన నేరస్తుడిని పశ్చిమ బెంగాల్ లో అరెస్టు చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు సీఐడీ అధికారులు వెల్లడించారు. నిందితుడి దగ్గరి నుంచి 1400 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విశాఖపట్నం, బెంగాల్, ఒడిశాలలో సిమ్ బాక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.

# గీత దాటుతున్నారా..!

**మొదటి పేజీ తరువాయి...**



ఖాయమని, వెంటనే ఆయన్ను డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించాలని సునీల్ కుమార్ డిమాండ్ చేయడం ఇప్పుడు దుమారం రేపుతోంది. ఐపీఎస్ అధికారిగా ఉంటూ రాజకీయ నేతలపై బహిరంగ విమర్శలు చేయడం ఆల్ ఇండియా సర్వీసెస్ (కండక్ట్ ) రూల్స్ , 1968 కు విరుద్ధమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నిబంధనల ప్రకారం ఐపీఎస్ అధికారులు ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడకూడదు. రాజకీయ అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేయడం నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తుంది. అధికారంలో ఉన్న ప్రభుత్వం నియమించిన రాజ్యాంగబద్ధ పదవి పై వ్యాఖ్యలు చేయడం పరోక్షంగా ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేయడమే అవుతుంది. అధికారులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తులపై వ్యక్తిగత దూషణలు చేయడం, విచారణలో ఉన్న కేసులపై ముందే తీర్పులు చెప్పడం సర్వీసు నుంచి తొలగించే స్థాయి నేరం కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. సునీల్ కుమార్ వ్యాఖ్యలపై రఘురామ కృష్ణరాజు తీవ్రంగా స్పందించారు. ఒక అధికారి అయి ఉండి, నేరస్తుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సునీల్ కుమార్‌ను కేవలం సస్పెండ్ చేస్తే సరిపోదని, ఆయనను శాశ్వతంగా సర్వీసు నుంచి డిస్మిస్ చేయాలని కోరుతూ రఘురామ ఆంధ్రప్రదేశ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. తనపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని, సునీల్ కుమార్ 'రెడ్డి బుక్' సభ్యుడిలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సునీల్ కుమార్ కేవలం రాజకీయ వ్యాఖ్యలే కాకుండా, రఘురామపై ఉన్న బ్యాంకు మోసం కేసులో తాను కూడా బాధితుడిగా ఇంప్లీడ్ అవుతానని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. అయితే, సిట్టింగ్ ఐపీఎస్ అధికారి ఇలా వీధి పోరాటాలకు దిగడం వల్ల భవిష్యత్తులో ఆయన తన సర్వీసును పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఆయనపై కస్టోడియల్ టార్చర్ కేసు ఉండగా, ఇప్పుడు సర్వీస్ రూల్స్ ఉల్లంఘన కూడా తోడైతే ఆయన కెరీర్‌కు ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. ఒక అధికారి మరియు ఒక రాజకీయ నాయకుడి మధ్య సాగుతున్న ఈ వ్యక్తిగత పోరు ఇప్పుడు వ్యవస్థల మధ్య పోరుగా మారుతోంది.

For a pure tomorrow..

# కోరిన కోర్కెలు తీర్చే కంచి కామాక్షి దేవి




అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటిగా వెలుగొందుతున్న కామాక్షి దేవీ ఆలయం తమిళనాడులోని కాంచీపురంలో కొలువై ఉంది.కంచిలోని శక్తిపీఠాన్ని నాభిస్థాన శక్తిపీఠం అంటారు. 'క' అంటే సరస్వతి రూపం.. 'మా' అనేది లక్ష్మీదేవి రూపం.. 'అక్షి' అంటే కన్ను అని అర్థం. చదీని పూర్తి అర్థం కంచిలో అమ్మవారు.. సరస్వతి లక్ష్మిగా రెండు కన్నులుగా నివసిస్తున్నది అని ప్రతీతి. ఈ దేవి అనుగ్రహాన్ని పొందాలంటే లలితాసహస్రనామ జపం జరపడమే అనువైన మార్గం. దేవి కంచిలో మట్టితో చేసిన శివుని విగ్రహానికి పూజ చేసేదని అప్పుడు శివుడు పెద్ద అలలతో కంబనది రూపంలో వచ్చాడట. దేవిని పరీక్షించేందుకు అలల ఉద్ధృతిని పెంచగా ఆ దేవి తన రెండు చేతులలో విగ్రహాన్ని ఉంచుకుని అలల నుంచి కాపాడిందని ఇక్కడి స్థల పురాణం. దేవి సూదిమొనపై కూర్చొని పంచాగ్నుల మధ్య నిలబడి శివుడిని పూజించగా దానికి సంతసించి ఆమె ఎదుట ప్రత్యక్షమై వివాహమాడినట్లు ప్రతీతి.కామాక్షి దేవి ఆలయాన్ని గాయత్రీ మండపంగా పిలుస్తారు. ఇక్కడ అమ్మవారు శ్రీకామాక్షి, శ్రీబిలహాసం, శ్రీచక్రం అనే మూడు రూపాలలో దర్శనమిస్తారు. ఆలయంలోని అమ్మవారి విగ్రహం పద్మాసనంపై కూర్చొనట్లు మలిచారు. దేవి తన చేతులతో పాశం, అంకుశం, పుష్పబాణం, చెరకుగడలతో దర్శనమిస్తుంది. ఈ రూపంలో ఉన్న అమ్మవారిని దర్శనం చేసుకుంటే శాంతి, సౌభాగ్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం.ఇక్కడి అమ్మవారు చాలా ఉగ్రరూపంలో బలి కోరుతుండటంతో.. ఆదిశంకరాచార్యులు అమ్మవారి ఉగ్రత తగ్గించేందుకు శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారని చెబుతారు. ఇక్కడ ఆ శ్రీచక్రానికి పూజలు జరుగుతాయి. అమ్మవారిని ఈ దేవాలయ ప్రాంగణం వీడి వెళ్లొద్దని ఆదిశంకరాచార్యులు అభ్యర్థించిన కారణంగా ఉత్సవ కామాక్షి ప్రాంగణంలోనే ఉన్న ఆయన అనుమతి తీసుకుని ఉత్సవాలకు దేవాలయ ప్రాంగణం నుంచి బయటకు వస్తుందని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఈ కోవెల ప్రాంగణం చాలా విశాలంగా ప్రశాంత వాతావరణంలో నెలకొని ఉంది. ఇక్కడ ప్రతిరోజూ ప్రాతఃకాలంలో శ్రీకామాక్షి దేవి ఉత్సవమూర్తిని మేలుకొలిపి నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చి ఉత్సవమూర్తిని పల్లకిలో ప్రదక్షిణగా ఆలయంలోకి తీసుకుని వస్తారు. ఆ తర్వాత అమ్మవారి ఎదురుగా గోపూజ చేస్తారు. అనంతరం అమ్మవారి ద్వారానికి ఉన్న తెర తొలగించి హారతి ఇస్తారు. ఆ సమయంలో భక్తులు అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకోవచ్చు.కామాక్షీదేవి ఇక్కడ ఐదు రూపాల్లో కొలువై ఉన్నారు. గాయత్రీ మంటపంలో కొలువై ఉన్న అమ్మవారిని మూలదేవతగా పరిగణిస్తారు. ఈ మండపంలో నాలుగు గోడలను నాలుగా వేదాలుగా, 24స్తంభాలను గాయత్రీ మంత్రంలోని 24 అక్షరాలుగా భావిస్తారు. తపో కామాక్షి, అంజనా కామాక్షి, స్వర్ణ కామాక్షి, ఉత్సవ కామాక్షి అనే మరో నాలుగు రూపాల్లో ఇక్కడ దేవి కొలువై ఉన్నారు. అమ్మవారికి పౌర్ణమి రోజున నవావర్ణ పూజ, ప్రతీ బుధవారం చందనకాపు పూజ (చందనాలంకారం), రోజూ మూడు సార్లు అభిషేకం నిర్వహిస్తారు. కుంకుమార్చన, దేవి అలంకరణ చేస్తారు.



**ఓం శ్రీ మాత్రే నమః**

**అందరికీ శుక్రవార శుభాకాంక్షలు**

**సేకరణ, కోట చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు,శ్రీకాళహస్తి**

# భవిష్యత్ విద్యుత్‌కు అణుశక్తి పునాది

(సి.హెచ్.ప్రతాప్)




వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ శక్తి భద్రత. పరిశ్రమలు, నగరాలు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థఅన్నీ నిరంతర విద్యుత్ సరఫరాపైనే ఆధారపడి ఉన్నాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ పర్యావరణానికి భారంగా మారుతుండగా, చమురు%-%వాయు దిగుమతులు దేశ ఆర్థిక భద్రతను బలహీనపరుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అణుశక్తి ప్రాధాన్యం మరింత పెరుగుతోంది. అయితే అణుశక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలంటే, భారత్ తన అణుశక్తి ఉత్పత్తి వ్యవస్థను (న్యూక్లియర్ వ్యాల్యూ చైన్) విస్తృతంగా తెరవాల్సిన అవసరం ఉంది.

అణుశక్తి ఉత్పత్తి వ్యవస్థ అంటే కేవలం అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణం మాత్రమే కాదు. యురేనియం తవ్వకం నుంచి ఇంధన శుద్ధి, రియాక్టర్ల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ వరకు ఒక సంపూర్ణ వ్యవస్థ. ఇప్పటివరకు ఈ రంగం ప్రధానంగా ప్రభుత్వ నియంత్రణలోనే కొనసాగింది. ఎంటిపిసి వంటి సంస్థలు అణు విద్యుత్ ఉత్పత్తిని మోస్తున్నాయి. ఈ నమూనా దేశానికి స్థిరత్వం ఇచ్చినప్పటికీ, విస్తరణ వేగాన్ని పరిమితం చేసింది.

అణుశక్తి ఉత్పత్తి వ్యవస్థను భాగస్వామ్యాలకు, ప్రైవేట్ పెట్టుబడులకు తెరవడం ద్వారా అనేక లాభాలు సాధ్యమవుతాయి. మొదటగా, భారీ పెట్టుబడులు సమకూరుతాయి. అణు విద్యుత్ ప్రాజెక్టులు ప్రారంభంలో ఖరీదైనవే అయినా, ఒకసారి ప్రారంభమైతే దశాబ్దాల పాటు తక్కువ ఖర్చుతో, నిరంతర విద్యుత్ ఇస్తాయి. ప్రైవేట్ రంగం భాగస్వామ్యం వల్ల ప్రభుత్వంపై ఉన్న ఆర్థిక భారం తగ్గుతుంది. రెండవది, సాంకేతిక నైపుణ్యం మరియు ఆవిష్కరణలు వేగంగా విస్తరిస్తాయి. దేశీయ పరిశ్రమలకు రియాక్టర్ భాగాలు, ఇంధన సాంకేతికత, భద్రతా పరికరాల తయారీలో అవకాశం లభిస్తుంది.

అణుశక్తి భద్రత కోణంలో అణుశక్తి భారత్‌కు విశేషమైన బలం. ఇది వాతావరణంపై ఆధారపడదుబీ సౌర, గాలి శక్తిలా అంతరాయాలకు లోనుకాదు. బేస్‌లోడ్ పవర్‌గా అణుశక్తి పరిశ్రమలకు అవసరమైన స్థిర విద్యుత్‌ను అందిస్తుంది. అంతేకాదు, కార్బన్ ఉద్గారాలు దాదాపు శూన్యం కావడం వల్ల వాతావరణ మార్పు సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇది కీలక ఆయుధం. భారత్ నిర్దేశించుకున్న నెట్-జీరో లక్ష్యాలకు అణుశక్తి మద్దతు లేకుండా చేరుకోవడం కష్టమే.

అయితే అణుశక్తి ఉత్పత్తి వ్యవస్థను తెరవడంలో భద్రత, నియంత్రణ అత్యంత కీలకం. అణు శక్తి విషయంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది. అందుకే అణుశక్తి నియంత్రణ మండలి వంటి నియంత్రణ సంస్థలను మరింత బలోపేతం చేయాలి. పారదర్శక విధానాలు, కఠిన భద్రతా ప్రమాణాలు, ప్రజలతో నమ్మక సంబంధయివి లేకుండా అణుశక్తి విస్తరణ సాధ్యం కాదు. వ్యర్థాల నిర్వహణ, దీర్ఘకాలిక భద్రత వంటి అంశాలపై కూడా స్పష్టమైన విధానాలు అవసరం.



అణుశక్తి ఉత్పత్తి వ్యవస్థ తెరవడం ద్వారా దేశీయ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. అధునాతన ఇంజినీరింగ్, శాస్త్రీయ పరిశోధన, తయారీ రంగాల్లో లక్షలాది నైపుణ్య ఉద్యోగాలు సృష్టించవచ్చు. "మేక్ ఇన్ ఇండియా" లక్ష్యాలకు ఇది నేరుగా దోహదపడుతుంది. అణు పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తే, భారత్ అంతర్జాతీయ మార్కెట్లలోనూ కీలక పాత్ర పోషించగలదు.

ముఖ్యంగా, ఈ మార్పు భారత్‌కు వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని ఇస్తుంది. శక్తి కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. ఇంధన ధరల ఒడిదుడుకుల ప్రభావం నుంచి ఆర్థిక వ్యవస్థకు రక్షణ లభిస్తుంది. శక్తి భద్రత అంటే కేవలం విద్యుత్ సరఫరా కాదుబీ అది జాతీయ భద్రతతో ముడిపడి ఉంటుంది.

అందువల్ల అణు విలువ గొలుసును జాగ్రత్తగా, బాధ్యతతో, కానీ ధైర్యంగా తెరవడం భారత్ ముందున్న అవసరం. సరైన నియంత్రణలతో, ప్రజా విశ్వాసాన్ని సంపాదిస్తూ, ప్రైవేట్%-%ప్రభుత్వ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తే అణుశక్తి భారత్ శక్తి భవిష్యత్తుకు పునాది అవుతుంది. శుభ్రమైన, స్థిరమైన, స్వయం సమృద్ధి శక్తి వ్యవస్థ వైపు నడిపించే మార్గంలో అణుశక్తి కీలక పాత్ర పోషించనుంది.

# పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి?

**తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.**




మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడిప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తాయన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాదని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్థాయిలో ఆ పార్టీ నేతల వారసులు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.







## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,జయజయహే.

పట్టణంలోని కాసగార్డెన్ చర్చ్ లో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. పవిత్ర పండుగ వేళ క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ఆయన సంబరాల్లో పాల్గొన్నారు. ప్రభువు దీవెనలు అందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని ఆయన జీసస్ ను ప్రార్థించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## సింహగిరిపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

సింహాచలం డిసెంబర్ 25, (జయ జయహే)



భారత కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం సింహగిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, దేవస్థాన అధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆలయ పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు స్వయంగా మంత్రి కి స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయానికి చేరుకున్న కేంద్ర మంత్రి ముందుగా భక్తుల నమ్మకమైన, కోర్కెలు తీర్చే కప్పస్తంభాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలింగనం చేసుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశం సుభిక్షంగా ఉండాలని, రైతాంగం బాగుండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు.



## కలవరి చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు

విశాఖపట్నం (జయ జయహే)

జీవీఎంసీ 85 వార్డ్ పినమడక లో ఉన్న కలవరి ప్రార్థన మందిరంలో పాస్టర్ మోహన్ రాజు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు 85 వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశంద్ర మాట్లాడుతూ ప్రేమ క్షమగుణం కలిగిన ఏసుప్రభు హితబోధనలే నేటి సమాజానికి స్ఫూర్తిని అన్నారు కూటమి ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి చర్చలు నిర్మాణానికి పాస్టర్స్ కి గౌరవ వేతనం ఏర్పాటు చేయుచున్నదని అన్నారు. 85 వార్డు టిడిపి క్రైస్తవ మైనార్టీ అధ్యక్షురాలుగా నియమతలైన గొడ్డి సంధ్య ని ఘనంగా సన్మానించారు. అంతరం కేక్ కటింగ్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ టిడిపి నాయకులు గంతకోరు అప్పారావు విందుల రాజు గొడ్డి గురుమూర్తి డొక్కా రమేష్ బండారు చందు రమేష్ పలక అచ్యుత్ గజ్జల నూకరాజు బిజెపి నాయకులు కోసూరు తాతారావు అంగులూరి ఈశ్వరరావు తెలుగు మహిళా నాయకురాలు గంతకోరు సత్యవతి చర్చ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కె.కె రాజు

విశాఖపట్నం (జయ జయహే)

విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వార్డు శాంతిపురంలో గ్రేస్ బాపిస్టు చర్చ్ లో బిషప్ పాల్ విక్టర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈక్రిస్మస్ వేడుకల్లో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని కేక్ కటింగ్ చేసి క్రిస్టియన్ సోదర,సోదరీమణులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు బలిరెడ్డి గోవిందరాజు,జక్కంపూడి సత్యనారాయణ,కె.సుకుమార్,ఎర్రంశెట్టి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు చిన్ని, రాఘవులు, బొట్టా రాజు,గాలి బీమారావు,శ్రీను,ఈశ్వరవు,క్రిస్టియన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## విశాఖలో రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక వేదిక

భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, డిసెంబర్ 25: (జయ జయహే)

విశాఖలో హైదరాబాద్ రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక వేదికను అందుబాటులోకి తీసుకువస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో గురువారం రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాటక రంగంలో విశేష కృషి చేసిన బగాది అప్పలనాయుడు, బొట్టా వేణుగోపాలరావు, నక్కా పట్టాభి రామారావు, కె.మంగాదేవిలకు జీవిత సాఫల్య పురస్కారాలు ఇవ్వడం కళామతల్లిని సన్మానించుకోవడమేనని పేర్కొన్నారు. నాటక రంగానికి పునరుజ్జీవం కోసం పదేళ్లుగా రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ సంపాదకుడు వి.వి. రమణమూర్తి చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కన్యాశుల్కం నాటకం చూడడానికి వచ్చిన వారితో కళాభారతి ఆడిటోరియం కిక్కిరిసిపోయింది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, సన్ స్కూల్ ఎండీ జాస్తి శ్రీకాంత్, బసవరాజు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

తొట్టంబేడు,జయజయహే.

మండలంలోని చేమూరు పంచాయతీ నందు సిసి రోడ్డుకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు,ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజ నాయుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,ఎంపీడీవో సురేంద్రబాబు , ఏఈ ప్రీతి, సెక్రెటరీ పావని,యూనిటీ ఇన్చార్జ్ లెక్కలు మురళి నాయుడు, కాసరం భాస్కర్ నాయుడు ,బోనుపల్లి రామానాయుడు, చంద్రా రెడ్డి, వాడపల్లి జయచంద్ర నాయుడు, కనపర్తి శంకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు గంగమ్మ తల్లికి పూజలు

విశాఖ (జయ జయహే)

సునామీ విపత్తు జరిగి శుక్రవారం నాటికి 20 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు విశాఖలోని పెదజాలారిపేట తీరంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ఎంపీ ఎం. శ్రీ భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొంటారు. మత్స్యకారులను చల్లగా చూడాలని, మళ్ళీ ఇలాంటి విపత్తులు రాకూడదని కోరుతూ సముద్రునికి పాలు, పసుపు, కుంకుమలతో పూజలు చేయనున్నారు.



## హరిహర సదన్‌కు విరాళం

అన్నవరం (జయ జయహే)

కాకినాడ జిల్లా అన్నవరం సత్య గిరి పై హరి హర సదన్ వసతి గృహం కు సంబందించి హైదారాబాదుకు చెందిన కాడూరీవినోద్రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు గురువారం నాడు. ఈ. ఈ. రామకృష్ణ కు. 500.000లక్ష లు రూపాయలు చెక్కును హరి హర సదన్ వసతి గదుల నిమత్తము అంద చేశారు



## క్రిస్మస్ ప్రార్థనలో పాల్గొన్న తలపా దామోదరం

శ్రీకాళహస్తి,జయజయహే.

క్రిస్మస్ పర్వదినంను పురస్కరించుకొని శ్రీకాళహస్తి విశాలాక్షి నగర్ హెబ్రోన్ చర్చ్ ప్రార్థన లోశ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం పాల్గొన్నారు. ఆయన తో పాటు కాంగ్రెస్ నేతలు. ప్రార్థన లో పాల్గొన్నారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఎల్లవేళలా ఉండాలని, ఆ మహనీయుడు చూపినటువంటి ప్రేమ అనురాగాలు అనుసరణీయమని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



## సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభించిన గంగలపూడి గిరిధర్ రెడ్డి

యువత క్రీడల వైపు ఆకర్షితులు కావాలి: గిరిధర్ రెడ్డి

శ్రీకాళహస్తి,జయజయహే.

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీని గురువారం గంగలపూడి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగలపూడి గిరిధర్ రెడ్డి హాజరై అకాడమీని ప్రారంభించారు.ఈ సందర్భంగా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిధర్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించారు,టోర్నమెంట్‌లో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన యువత భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఆటలను కొనసాగించి టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు,ఈ కార్యక్రమంలో గంగలపూడి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ యువతలో క్రీడల పట్ల మంచి ఆసక్తి ఉందని,ఆ ఆసక్తిని మరింత పెంపొందించేందుకు సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ లాంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు, ఇటువంటి అకాడమీలు యువతను క్రిడల వైపు మళ్లించి శారీరక ధృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ దినదినాభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో ప్రతిభావంతులైన క్రిడాకారులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ దిశగా అకాడమీ మేనేజ్‌మెంట్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొంటూ అకాడమీ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గంగలపూడి అజయ్ కుమార్ రెడ్డి, పుల్లూరు చంద్రారెడ్డి, చంద్రశేఖర్ , క్రీడాకారులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## క్రిస్మస్ వేడుకల్లో గాలి మురళి నాయుడు

తొట్టంబేడు,జయజయహే.

మండలంలోని ఇలగనూరు పంచాయతీ గిరిజన కాలనీ క్రిస్మస్ వేడుకలలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలిమురళి నాయుడు పాల్గొన్నారు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,యేసు దేవుని ఆశీస్సులు మెండుగా ఉండి, ఆయురారోగ్యాలతో జీవించాలని పాస్టర్లు ఆశీర్వదించారు,అనంతరం గాలి మురళి నాయుడు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట.గురవయ్య నాయుడు జ్ఞాపకార్థం గిరిజన కాలనీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆశీస్సులతో చర్చి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ కేతరు, లూథియా, చెంచయ్య, పుల్లయ్య, చంద్ర, కిష్టయ్య, ఏసురత్నం తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# భారత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన భారతరత్న

## చివర శ్వాస వరకు దేశం కోసం తప్పించిన వాజ్పేయి

మాడుగుల డిసెంబరు 25 జయ జయహే

భారత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పి, తుది శ్వాస వరకు మాతృభూమి కోసమే జీవించిన మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి ఆశయాలు తరతరాలకు ఆదర్శనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విశాఖ అల్లూరు జిల్లాల పార్టీ ఇంచార్జ్ పుట్టా గంగయ్య కొనియాడారు. వాజ్పేయి 101 జన్మదినం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా గురువారం జాతీయ సుపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. దానిలో భాగంగా మాడుగుల బస్టాండ్ ఆవరణలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోటమ నాయకులందరూ పాల్గొని వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన దేశ పౌరుషాన్ని, పరాక్రమాన్ని, పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోదాత్తుడు, పోఖ్రాన్ అణు పరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు వాజ్పేయి అన్నారు. సుపరిపాలనకు స్ఫూర్తిప్రదాత, మాతృభూమి కోసం, తన జీవితాన్ని అంకితం చేసి, దేశ అభివృద్ధికి బాటలు పరచి, ప్రపంచానికి భారత్ శక్తిని చూపించిన అజాత శత్రువు అన్నారు. పార్టీలకతీతంగా అందరికీ ఆయన మార్గదర్శకులన్నారు. పండితుడు, ప్రజల మనస్సులో ఇప్పటికీ ప్రతిధ్వనించే కవిబీ క్రమశిక్షణ, సేవాభావంతో నిండిన స్వయంసేవకుడనీ మాడుగుల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూప్పాల లక్ష్మీనారాయణ



అన్నారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన రాజనీతిజ్ఞుడు దేశ అత్యున్నత పౌర పురస్కార భారతరత్న బిరుదాంకితుడుస్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి అంటూ ప్రశంసించారు. మండల ప్రధాన కార్యదర్శి ఎం సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రోబ్బ మహేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా సత్యనారాయణ, ఎం సంతోషి సుబ్బలక్ష్మి, చీడికాడ కె కోటపాడు దేవరపల్లి మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు ఎం స్వామి, బాలకృష్ణ, పైన అమ్మాజీ, ఆవుగడ్డ సత్యవేణి, కూటమి నాయకులు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, జిల్లా బిజెపి కార్యదర్శి గొల్ల విల్లి రాజేష్ , ఎస్ వెంకటరాజు, కే వెంకటేశ్వర్లు, జగన్నాథ రావు, పి నానాజీ, కే గాటేశ్వరరావు, బి ప్రసాద్, పి నాగేంద్ర, కె రమేష్, పి ఎస్ ఎన్ రాజు, ఎం చాయరాం, మరువాడ ఈశ్వరరావు ఎల్ కాశి బాబు, ఎం వాసు, జి సత్తిబాబు అనేకమంది కోటమ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆసుపత్రుల్లో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు.



### సీఎం ఇలాకాలో ఆర్క్ సంస్థకు

# పి4కి అంగీకారం

చోడవరం డిసెంబర్ 25 జయ జయహే

సిఎం చంద్రబాబు నియోజక వర్గం కుప్పంలో గల గుడుపల్లె మండలంలో బంగారు కుటుంబాలు(పి 4) దత్తత పథకంలో టీవీఎస్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో పనిచేసేందుకు చోడవరంకి చెందిన ఆర్క్ స్వచ్ఛంద సంస్థకు అంగీకారం తెలియ జేసుకుంటూ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకున్నట్టు ఆర్క్ ఈడి డిఎస్ ప్రసాద్ తెలిపారు. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడ) పిడి విశ్వాస ఫెసిలిటేట్ చేయగా, టీవీఎస్ కంపెనీ ఉపాధ్యక్షుడు సీతురామ్ తో కార్యక్రమం ప్రారంభించినట్టు చెప్పారు. దీంతో వెంటనే గుడుపల్లె మండల కేంద్రానికి వెళ్లి మండలాధికారిని కలిసి..లాంఛనంగా ప్రారంభించమన్నారు. మండలం లో వున్న అన్ని సచివాలయాలు,ఆర్క్ పరంగా 30 మంది సిబ్బందిని భాగస్వామ్యం చేసి నియోజక వర్గంలో పేదరికం లో మ్రగ్గుతున్న కుటుంబాల్ని గుర్తించి పేదరికం నుండి బయటికి తీసుకు వచ్చే కార్యక్రమాలు అమలు చేయడం ముఖ్య ఉద్దేశ్య మన్నారు. ఈ నేపథ్యంలో గుడిపల్లి మండలంలో పిఫోర్ కార్యక్రమం అమలు చేయనున్నట్టు తెలిపారు. సీఎం సొంత ప్రాంతంలో ఈ కార్యక్రమం చేపట్టడం ప్రతిష్టాత్మకమని అన్నారు.



### సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో

# పాల్గొన్న చొక్కాకుల

సబ్బవరం (జయ జయహే)

సబ్బవరం మండలం, అంతకా పల్లి పంచాయతీ రావులమ్మ పాలెం గ్రామం లో సబ్బవరపు రామునాయుడు ఇంటి దగ్గర నుంచి గెడ్డవరకు మేడపురెడ్డి వీధి సి సి రోడ్డు నిర్మాణం నకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు మరియు ఎంపీటీసీ చొక్కాకుల గోవింద పాల్గొని కొబ్బరి కాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రొంగలి దేముడుబాబు, సబ్బవరపు మనోహర్ గాంధీ, జనసేన నాయకులు సబ్బవరపు రమణ, సబ్బవరపు చిన్నమనాయుడు, సబ్బవరం కోపరేటివ్ బ్యాంక్ కార్యదర్శి గొంప పెదరమణ, గొంప ముత్యాలనాయుడు (హైటెక్) జక్కాన శ్రీరామూర్తి, జక్కాన సూర్యనారాయణ, మేడపురెడ్డి పైడితల్లి, మేడపురెడ్డి బ్రహ్మయ్య, కిల్లి సూర్యనారాయణ, రొంగలి వెంకటరావు, సబ్బవరపు దాసు, సబ్బవరపు కాసు, గొంప దేవుడుబాబు, సబ్బవరపు కనకారావు, సబ్బవరపు రమేష్, సబ్బవరపు నరసింహమూర్తి, చొక్కాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించిన గంటా

మధురవాడ, డిసెంబర్ 25: (జయ జయహే)

మధురవాడ శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. వివిధ స్టాల్స్ దగ్గర ఆగి ఆయా స్పెషల్స్ వివరాలు తెలుసుకున్నారు. ఫుడ్ స్టాల్స్ నిర్వాహకుల కోరిక మేరకు పదార్థాలను రుచి చూశారు. ఫుడ్ ఫెస్టివల్ కు వచ్చేవారికి నాణ్యమైన పదార్థాలను అందించాలని సూచించారు.





# దేశ రక్షణలో ఆర్ఎస్ఎస్ పాత్ర కీలకం

చుక్క సోమేశ్వరరావు

### బోంద్రుగూడాలో వైభవంగా హిందూ సమ్మేళనం

ముంచంగిపుట్టు, జయ జయహే:

మండలంలోని బోంద్రుగూడ గ్రామంలో గురువారం హిందూ సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి హిందూ బాంధవులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ (%శ్రీ% విశాఖ విభాగం సేవా ప్రముఖ్ చుక్క సోమేశ్వరరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ రక్షణలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్ ) పోషిస్తున్న పాత్రను వివరించారు. సమాజంలో మార్పు కోసం అవసరమైన 'పంచ పరివర్తన' నియమాలను, వాటి ఆవశ్యకతను ప్రజలకు కూలంకషంగా తెలియజేశారు.

**భారీగా హాజరైన భక్తులు**

ఈ ఆత్మీయ సమ్మేళనానికి మండల ఆర్ఎస్ఎస్ మరియు వివిధ క్షేత్రాల కార్యకర్తలు, ఉప మండలంలోని 9 పంచాయతీల నుండి హిందూ బంధువులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమం అనంతరం సోమేశ్వరరావుని భక్తులు సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తమర్బ, జయరాం, స్వాబి పద్మ, శ్జాల దామోదరం, జుర్లోయి అర్జున్, గ్రామ పెద్దలు దొర గురు, జల మంగు, కార్యకర్తలు జన్ని, జగన్నాథం, బలోక్ దొర, ఎస్ ఎస్ ఎఫ్ మండల కన్వీనర్ కిముడు రఘునాథ్, కిలో బుధు, మండల ధర్మ ప్రచారకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ధర్మ ప్రచారకులు తదితరులు పాల్గొన్నారు.





# కూలడానికి సిద్ధంగా గోవాడ వంతెన

### ప్రమాదకర స్థితిలో బిక్కుబిక్కుమంటూ ప్రయాణం

### ఏమైనా జరిగితే నిలిచిపోనున్న రాకపోకలు


చోడవరం డిసెంబర్ 25 (జయ జయహే)

చోడవరం – అనకాపల్లి బి. ఎన్ రోడ్డులో శారదా నదిపై గోవాడ వద్ద గల ప్రధాన వంతెన శిథిల స్థితికి చేరుకొని కూలిపోవటానికి సిద్ధంగా ఉందని స్థానికులు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. చోడవరం, మాడుగుల తో పాటు అల్లూరు జిల్లా ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఎవరి ఇబ్బందులకు గురిగాక తప్పదు. ముఖ్యంగా అనకాపల్లి, విశాఖపట్నం చేరేందుకు ప్రధాన రహదారిలో గోవాడ వద్ద వంతెన అతి కీలకమైనది.ఇసుక అక్రమ తవ్వకాలతో వంతెన ప్రధాన పిల్లర్లు బయటకు తేలిపోయాయి.వంతెన పై రక్షణ గోడలు కూడ, వాహనాలు ఢీ కొట్టడంతో రక్షణ లేదు. వంతెన పటిష్టతకు చర్యలు లేకపోవడంతో కూలే0దుకు సిద్ధంగా ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణీకులు బిక్కు బిక్కు మంటూ వెళ్తున్నారు. అధికార టిడిపి, కూటమి ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు తక్షణమే గోవాడ వంతెన మరమ్మత్తులు చేపట్టాలని తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజాసంఘాలవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు వీర్ బాల్ దివాస్

### ప్రతి మండలంలో నిర్వహించండి

అనకాపల్లి, డిసెంబరు 25 జయ జయహే



దేశ రక్షణ కోసం చిన్న వయసులోనే మరణాన్ని చిరునవ్వుతో ఎదుర్కొన్న వీర్ బాల్ సాహిబ్ జాదేల అమర త్యాగానికి ప్రత్యేకగా శుక్రవారం మండల కేంద్రంలో వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు గురువారం రాత్రి శ్రేణులకు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఆదేశాల మేరకు ఈ అమర వీరుల త్యాగాన్ని స్మరిస్తూ వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్నిమీ మీ మండలాలలో భావోద్వేగపూర్వకంగా, ఘనంగా నిర్వహించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.తల్లి భారతమాత కోసం ప్రాణాలను అర్పించిన ఆ చిన్నారుల త్యాగంమన ప్రతి హృదయంలో దేశభక్తిని రగిలించాలన్నారు.వారి స్ఫూర్తితో మనమందరందేశ సేవకు, ధర్మ రక్షణకు కట్టుబడి ముందుకు సాగుదామన్నారు.ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకుమండల నాయకులు, కార్యకర్తలు, దేశభక్తులుఅందరూ తప్పక పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న చొక్కాకుల వెంకటరావు బ్రదర్స్







సబ్బవరం (జయ జయహే)

సబ్బవరం మండలం, అంతకాపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రేస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ అండ్ ట్రస్ట్ అధ్యక్షుడు పి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు మరియు అంతకాపల్లి ఎంపీటీసీ చొక్కాకుల గోవింద . ఈ సందర్భంగా పేదలకు నిత్యావసర వస్తువులు, చీరలు ముఖ్య అతిథిగా చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదనంతరం కేకు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు మరియు అంతకాపల్లి ఎంపీటీసీ చొక్కాకుల గోవింద గారిని గాడ్ ఆఫ్ గ్రేస్ ట్రస్ట్ బిషప్ పి. విజయకుమార్ మరియు సంఘ సభ్యులు సాలువ, మెమొంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లా రమణ, హేమంత్ మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రేమ ముసుగులో ఘాతుకం

(సి.హెచ్.ప్రతాప్)

రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని శాస్త్రి నగర్ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ దారుణ ఉదంతం మానవ సంబంధాలలోని చీకటి కోణాన్ని అద్దం పడుతోంది. నమ్మకమే పునాదిగా ఉండాల్సిన స్నేహం, ఆర్థిక లావాదేవీల వల్ల ఎంతటి వికృత రూపం దాల్చుతుందో ఈ ఘటన నిరూపించింది. శాస్త్రి నగర్ పరిధిలోని సుభాష్ కాలనీకి చెందిన జితేంద్ర సింగ్ (అలియాస్ రాహుల్), బబితా శర్మ అనే యువతి గత కొంతకాలంగా సన్నిహితంగా ఉండేవారు. అయితే వీరి మధ్య గత కొంతకాలంగా డబ్బు విషయంలో తీవ్రమైన విభేదాలు తలెత్తాయి. తనను డబ్బుల కోసం బబిత నిరంతరం వేధిస్తోందని, మానసికంగా ఇబ్బంది పెడుతోందని జితేంద్ర తనలో తాను కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో ఆమెను శాశ్వతంగా అడ్డు తొలగించుకోవాలనే కిరాతక ఆలోచన అతడిలో మొదలైంది.

పథకం ప్రకారం డిసెంబర్ 21వ తేదీన తాను ఇటీవల విక్రయించిన ఒక పాత ఇంటికి బబితను మాట్లాడదామని పిలిపించాడు. అక్కడ ఇద్దరి మధ్య ఆర్థిక విషయమై మరోసారి వాగ్వాదం జరగడంతో, ముందే సిద్ధం చేసుకున్న పదునైన ఆయుధంతో జితేంద్ర ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. అత్యంత కర్కశంగా ఆమె మెడ మరియు తలపై బలంగా కొట్టడంతో, తీవ్ర రక్తస్రావమై బబిత అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఆ తర్వాత హంతకుడిలోని ఉన్మాదం మరింత బయటపడింది. ఏమాత్రం భయం లేకుండా మృతదేహాన్ని ఒక సంచిలో మూటకట్టి, దానిని ఎక్కడ పారవేయాలో తెలియక రెండు రోజుల పాటు తన వద్దే ఉంచుకున్నాడు. చివరకు సోమవారం అర్ధరాత్రి పొరుగున ఉన్న మున్నీ దేవి అనే మహిళ ఇంటి ఆవరణలో ఆ శవంతో ఉన్న సంచిని విసిరేసి, ఏమీ తెలియనట్టుగా ఇంటికి



వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం తన ఇంటి ఆవరణలో ఉన్న సంచిని చూసి యజమాని మున్నీ దేవి భయాందోళనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్నిఫర్ డాగ్స్‌తో తనిఖీలు చేపట్టారు. ఆశ్చర్యకరంగా పోలీసు కుక్కలు పక్కనే ఉన్న ఖాళీ ఇంటి చుట్టూ పదే పదే తిరగడంతో పోలీసులకు అనుమానం వచ్చి, ఆ ఇంటి యజమాని జితేంద్రను అదుపులోకి తీసుకున్నారు. కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే పోలీసులు ఈ హత్య వెనుక ఉన్న మిస్టరీని ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటన సమాజానికి ఇచ్చే సందేశం అత్యంత శక్తివంతమైనది. డబ్బు లేదా మరేదైనా కారణంతో ఎదుటి వ్యక్తిపై కక్ష పెంచుకోవడం అనేది మీలోని మనిషిని చంపేస్తుంది. క్షణికావేశంలో చేసే తప్పు ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడమే కాకుండా, మీ జీవితాన్ని కూడా జైలు పాలు చేస్తుంది. నమ్మకద్రోహం మరియు హింస ఎప్పటికీ విజయవంతం కావుబీ చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరు అనడానికి ఈ కేసు ఒక నిదర్శనం. నేరం చేసిన వాడు ఎంత తెలివిగా దాచాలని చూసినా, ఏదో ఒక రూపంలో సాక్ష్యం బయటపడి తీరుతుంది. కాబట్టి ఆవేశాన్ని నిగ్రహించుకోవడం, సమస్యలను చట్టబద్ధంగా లేదా సామరస్యంగా పరిష్కరించు కోవడం మాత్రమే వివేకవంతుల లక్షణం. మృగప్రవృత్తిని వీడి మానవత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

# ఆకాశాన్ని అంటుతున్న పసిడి ధరలు



## ఆర్టిఫిషియల్ నగలకు పెరుగుతున్న ఆదరణ

విశాఖఫట్నం :(జయ జయహే)

బంగారం ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుతుండటంతో, ప్రస్తుతం మహిళల మొగ్గు ఆర్టిఫిషియల్ ఆర్నమెంట్స్ (కృత్రిమ ఆభరణాల) వైపు మళ్లుతోంది. గతంలో కేవలం చిన్న చిన్న వేడుకలకే పరిమితమైన ఇమిటేషన్ జ్యువెలరీ, ఇప్పుడు పెళ్లిళ్లు మరియు భారీ శుభకార్యాల్లోనూ ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఒక గ్రాము బంగారం, మ్యాట్ ఫినిష్, కుందన్ మరియు ఆక్సిడైజ్డ్ నగలు అసలు బంగారు నగలను తలపిస్తుండటంతో వీటిని కొనుగోలు చేసేందుకు మహిళలు అమితాసక్తి చూపుతున్నారు. భారీ ధర వెచ్చించి బంగారం కొనడం కంటే, అతి తక్కువ ధరలో ట్రెండీగా ఉండే కృత్రిమ నగలను ధరించడం ఫ్యాషన్‌గా మారింది. మరోవైపు, దొంగతనాల భయం లేకపోవడం మరియు దుస్తులకు నప్పేలా రకరకాల డిజైన్లలో లభిస్తుండటం ఈ మార్పుకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ మరియు సోషల్ మీడియా ప్రభావంతో కొత్త కొత్త డిజైన్లు అందుబాటులోకి వస్తుండటంతో, గృహిణుల నుంచి కళాశాల విద్యార్థినుల వరకు ప్రతి ఒక్కరూ వీటిపై మోజు పెంచుకుంటున్నారు. దీంతో పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇమిటేషన్ జ్యువెలరీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. విశాఖ సరస్ ఎగ్జిబిషన్‌లో రోజుకు రూ. 2 నుంచి రూ. 3 లక్షల వ్యాపారం ఈ ఆర్టిఫిషియల్ ఆర్నమెంట్స్ పై జరుగుతోంది.

# ప్రీమియర్ లీగ్ క్రికెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ






## బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సవాన్ని నింపిన ఎమ్మెల్యే

విశాఖపట్నం (జయ జయహే)

మున్సిపల్ స్టేడియంలో జరిగిన అల్లిపురం ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లేయర్స్ ను పరిచయ కార్యక్రమం అనంతరం ఫైనల్ మ్యాచ్ టాస్ వేసి ఆటను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని, ప్రతి ఒక్కరూ ఏదో రకమైన క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా సమయాన్ని వెచ్చించాలని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# విశాఖలో అంతర్జాతీయ చదరంగ పోటీలు ప్రారంభం



విశాఖపట్నం (జయ జయహే)

శ్రీ చెస్ అకాడమీ మరియు చైతన్య చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ 2025 ఎంవీపీ ఎస్3 స్పోర్ట్స్ అరేనా నందు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవం లో డాక్టర్ ఆర్ బాబురావు ప్రెసిడెంట్ ఏవి సిప సహాని ఎస్3 స్పోర్ట్స్ మరియు చీఫ్ ఆర్బిటర్ జీవి కుమార్ ఐ ఏ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు . ఈ పోటీలు ఈ నెల 25 -12 -2025 నుండి 28- 12 -20 25 వరకు జరుగనున్నవి ఈ పోటిల్లో 6 లక్షల నగదు బహుమతి మరియు సర్టిఫికెట్స్ టోపీలతో నిర్వహించబడును 582 మంది క్రీడాకారులు 16 రాష్ట్రాలు మరియు 5 దేశాలను నుండి పాల్గొనున్నారు. వీరిలో 250 మంది ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ ప్లేయర్స్ ముఖ్యఅతిథిగా డాక్టర్ రంగాల బాబురావు మరియు సహాని మొదటి ఎత్తు వేసి ఆట ప్రారంభించారు. అతిథులుగా భీమారావు చెస్ ఇన్ స్కూల్స్ మెంబర్, ఎస్ మణికంఠలో సెక్రెటరీ ఏవిసిప చెస్ అకాడమీ డైరెక్టర్ వి శ్రీకాంత్ పాల్గొన్నారు. రెండో రౌండ్ కి టాప్ సీడెడ్ ప్లేయర్స్ అంతా ముందంజలో ఉన్నారు రెండో రౌండ్ ను ఎంవీఎస్ జ్యువలరీ అధినేత రంగా ప్రారంభించారు.



# దక్షిణంలో క్రిస్మస్ వేడుకలు

## ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం (జయ జయహే)

లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని, 34 వ వార్డ్ కొబ్బరితోట రెల్లి సంఘం నేత మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వాసుపల్లి గణేష్ కుమార్ కు సాలువా కప్పి క్రైస్తవ సోదరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రిస్మస్ వేడుక కేక్ ను కట్ చేసి క్రైస్తవ సోదరులకు, వైసిపి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగం మరియు కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, అపారమైన సహనం మరియు క్షమాగుణం వంటి విలువలను క్రీస్తు మానవాళికి అందించారని, వాటిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లండ రమణ, లింగం శ్రీనివాస్, గరికిన వెంకటేష్, దూడ అప్పారావు, సిహెచ్ జ్యోతి, సూరడా లక్ష్మణ్ రావు (వైట్ ), దానియమ్మ, అంబతి అప్పలరాజు, ఎస్. నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి విద్యావిహార్‌లో క్రిస్మస్

విశాఖపట్నం (జయ జయహే)

సత్యసాయి విద్యావిహార్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు విశాఖ :భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రేమ, ఐక్యత సందేశాన్ని ప్రతిబింబిస్తూ విశాఖలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో క్రిస్మస్ వేడుకలు భక్తి, ఆనంద వాతావరణంలో గురువారం నిర్వహించారు. విద్యార్థులు కీర్తనలు, నృత్యాలు, నాటికల ద్వారా కరుణ, సేవ, సర్వమత గౌరవం వంటి విలువలను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, భక్తులు పాల్గొని ఐక్యతా సందేశాన్ని చాటారు.



## శాంతి సందేశమిచ్చిన

# యుగకర్త యేసు క్రీస్తు

## శాత్రాజ్‌పల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వేములవాడ జయ జయహే

సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం శాత్రాజ్ పల్లి గ్రామంలో వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు భూమిపై అవతరించిన రోజును క్రిస్మస్ దినంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. అనంతరం ఏనుగు మనోహర్ రెడ్డిని గుడిసె సదానందం దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 1,2వ వార్డు అధ్యక్షులు నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్, ఐత వెంకటేశం, రాజిరెడ్డి ,సాయి, బాబు, వెంకటేష్,ప్రకాష్,శ్రీకాంత్, అక్షయ్,అభిలాష్ పాల్గొన్నారు.




# కిడ్స్ క్రియేట్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

విశాఖపట్నం (జయ జయహే)

ఎంవీపీ కాలనీ, టీటీడీ జంక్షన్ లో ఉన్న కిడ్స్ క్రియేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు,శాంటా మరియు విభిన్నమైన వస్త్రధారణలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఎల్ మోహనరావు, ప్రిన్సిపాల్ అంబిక మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహే

# ప్రణాళికబద్ధమైన అభ్యసనతోనే జాతీయ సంస్థల్లో ప్రవేశాలు సాధ్యం

## స్ఫూర్తిగా నిలిచిన శ్రీ విశ్వ విద్యాసంస్థల విద్యార్థుల ఘనత







**విశాఖపట్నం,జయ జయహే న్యూస్:**

విశాఖపట్నం కేంద్రంగా విద్యారంగంలో విశేష ఖ్యాతిని సంపాదించిన శ్రీ విశ్వ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో ఎంపీసీ, బైపీసీ విభాగాల విద్యార్థులు 2025 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలైన ఐఐటీ, నిట్, నీట్ ల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి సంస్థ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం విశాఖపట్నం సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో 'సక్సెస్ మీట్- 2025' ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డా. శంకబ్రత బాగ్చి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,విద్యార్థులు అకడమిక్ ప్రగతితో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సమతుల్యంగా కాపాడుకుంటూ,ఒత్తిడి లేని విద్యాభ్యాసం చేయాలని సూచించారు. కష్టపడి సాధించిన విజయం భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. 2025 విద్యా సంవత్సరంలో శ్రీ విశ్వ విద్యార్థులు 160కి పైగా ఐఐటీ, నిట్ సీట్లు, 130కి పైగా మెడిసిన్ సీట్లు సాధించడం సంస్థ విద్యా ప్రణాళికల విజయానికి నిదర్శనంగా నిలిచింది. ఇందుకు కారణమైన వ్యక్తిగత శ్రద్ధతో కూడిన బోధన, కాన్సెప్ట్ ఆధారిత అధ్యయనం, టెక్నాలజీతో మిళితమైన స్మార్ట్ లెర్నింగ్ విధానం, నిరంతర మాక్ టెస్టులు, అనలిటికల్ ట్రైనింగ్, విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించే మెంటారింగ్ సిస్టమ్ ప్రధాన బలాలుగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా. పి.వి. సుధాకర్, డా. పి. ఉషా పద్మశ్రీ, డా. ఎం.వి.ఎస్.ఎస్. భాషారావు, డా. కె. స్వామి పాల్గొని,ఐఐటీ, నిట్, నీట్ ల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యార్థుల ఈ ఘన విజయాలకు వెనుక నిలిచిన శ్రీ విశ్వ విద్యాసంస్థల అధినేత కర్రి ధర్మరాజు, డైరెక్టర్లు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది కృషిని అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు. శ్రీ విశ్వ విద్యాసంస్థలు భవిష్యత్తులోనూ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# షుగర్ ఫ్యాక్టరీ వద్ద రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

## వెంటనే క్రషింగ్ ప్రారంభించాలని డిమాండ్

**చోడవరం డిసెంబర్ 25 జయ జయహే**



గోవాడ షుగర్స్ లో వెంటనే ప్రారంభించాలని, కార్మికులకు రైతులకు ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం చోడవరం షుగర్ ఫ్యాక్టరీ వద్ద అఖిలపక్ష పార్టీలు రైతు, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్నీ చేపట్టారు. రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారుగా 60 ఏళ్ల చరిత్ర కలిగి లాభాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీను మూతపడే పరిస్థితికి ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. అనాలోచిత ఆలోచనతో మూతపడే పరిస్థితి ఏర్పడుతుందనీ, రైతులకు కార్మికులకు సుమారుగా 35 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్న రెండు నియోజకవర్గాల శాసనసభ్యులు నిమ్మకు నీరు ఎత్తినట్ల ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టడానికి సిద్ధం కాగా పర్మిషన్ రానవ్వకుండా అడ్డుపడుతున్నారని చెప్పారు. షుగర్ ఫ్యాక్టరీని పూర్తిగా నిర్వీర్యం చేయాలని ఆలోచనతో ఉన్నారని స్థానిక శాసనసభ్యులకు ఈ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో భారీ మెజార్టీని ఇచ్చినప్పటికీ ఆయన ఆలోచన ప్రజలకు అర్థం కాకుండా ఉందన్నారు. ఈ నియోజకవర్గ ప్రజల కార్మికుల,రైతులు రానున్న కాలంలో ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంనకు తగినమూల్యం చెల్లించుకోవలసిన పరిస్థితి ఏర్పడతాదని హెచ్చరించారు. మరో రైతు ప్రతినిధిసేనాపతి సత్యారావు మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని ఇంకా తీవ్రతరం చేస్తామని అన్నారు. ఏడవాక సత్య రావు మాట్లాడుతూ రానున్న కాలంలో రైతులు కార్మికులు రోడ్డుని పడే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే షుగర్ ఫ్యాక్టరీ క్రస్సింగ్ మొదలు పెట్టాలని అన్నారు. సోమిరెడ్డి నాయుడు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల ప్రజలు షుగర్ ఫ్యాక్టరీ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అదే షుగర్ ఫ్యాక్టరీ ఇప్పుడు చెరుకు క్రషింగ్ లేకపోతే నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని అన్నారు. కోన మోహన్ మాట్లాడుతూ తాటాకులు చప్పుడుతో ఉద్యమాల్ని ఆపలేరని అన్నారు. ప్రజా సంఘం నాయకులు వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు అందరూ ఒక తాటిపైకి వచ్చి మన ఫ్యాక్టరీని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నందున మన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే ఫ్యాక్టరీ నడిచే విధంగా చేయాలన్నారు. కార్మిక నాయకుడు శరగడం రాము నాయుడు మాట్లాడుతూ కార్మికులు కు జీతాలు లేక ఆకలి కేకలతో అలమటిస్తున్నారని స్థానిక శాసనసభ్యుడు నిద్ర ఎలా పడుతుందని అన్నారు. బెన్నవోలు సర్పంచ్ మూడెడ్ల శంకర్రావు మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని కోపరేటివ్ సొసైటీలను పూర్తిగా నాశనం చేస్తున్నాయన్నారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెల వరహాలు బాబు, వేచలపూ కాసిబాబు, బాయిశెట్టి రమణ, సుంకర వరహాల నాయుడు,పొట్నూరు అప్పలరాజు,వి.వి శ్రీను, నాయన బాబు, రాయి సూరిబాబు, ఆళ్లరామకృష్ణ, గోవిందా,చౌడువాడ చుక్కపల్లి కండేపల్లి రైతులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు నిలువెత్తురూపం వాజ్‌పాయ్

## బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి

## ఘనంగా వాజ్ పాయ్ శత జయంతి వేడుకలు

**అరకు (జయ జయహే)**



సుపరిపాలనకు నిలువెత్తు నిదర్శనంగా మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారి వాజ్ పాయ్ నిలిచారని బిజెపి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో శతజయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాంత కుమారి మాట్లాడుతూ దేశానికి సుపరిపాలన పరిచయం చేసిన నాయకులు అటల్ బిహారి వాజ్ పాయ్ అన్నారు. పార్టీలు, అధికారం...వస్తుంటాయి పోతుంటాయి కానీ ఈ దేశం వీటన్నింటికీ అతీతంగా ఎల్లప్పుడూ ఉన్నంతగా ఎదగాలని ఆకాంక్షించిన నాయకుడు వాజ్ పాయ్ నఅని చెప్పారు. కాలంతో పాటు కనుమరుగైపోయే నాయకుడు వాజ్ పాయ్ కాదని ప్రజల హృదయాల్లో కలకాలం నిలిచిపోయే అభిమాన ఆదర్శ నాయకుడని చెప్పారు. వాజ్ పాయ్ స్ఫూర్తితోనే ప్రధాని నరేంద్ర మోడీ వికసిత భారత్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈ కార్యక్రమం బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



# హుకుంపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**అరకు/హుకుంపేట: జయ జయహే.**

అల్లూరి జిల్లా హుకుంపేట మండలం కేంద్రం లో గురువారం 25 తేదీన క్రిస్టమస్ సందర్బంగా బేతేస్తా ప్రార్ధన మందిరం లో ప్రార్ధన లు తో క్రిస్టమస్ వేడుకలు పాస్టర్ సాల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిధి గా సర్పంచ్ పూర్ణిమ పాల్గొన్నారు.. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి అనంతరం దేవుని సేవకులకు, చర్చి సంఘం సభ్యులు కు, ఆమె క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతు యేసు ప్రభు దయ, కృప, దీవెనలు అందరికి ఉండాలి అని, అందరు రానున్న సంవత్సరం లో ఆరోగ్యం గా ఉండాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణిమ, పాస్టర్ లు సల్మాన్ రాజ్, జేసుదాస్,సంఘస్తులు నాగేష్, రాజారావు, జాన్ తదితరులు పాల్గొన్నారు..



# గర్భంలో మృతి చెందిన ఆవుదూడను బయటకు తీసిన పశు వైద్యులు

**గార్లదిన్నె (జయ జయహే)**

మండల కేంద్రంలోని రైతు రాజు కు చెందిన ఆవు ఈనడానికి కష్టముగా ఉంటే గురువారం రాత్రి సమయంలో సమాచారం అందుకున్న వెంటనే వైద్య బృందం చేరుకుని సిజరిన్ ఆపరేషన్ నిర్వహించారు . పశువైద్యాధికారులు ఏడి పద్మనాభం మండల పశువైద్యాధికారి రమేష్ అవును పరిశీలించిన తరువాత సిజేరియన్ ఆపరేషన్ చేసిగర్భములో చనిపోయిన ఆవు దూడను బయటికి తీయడం జరిగింది. ఆవుకు సెలైన్ బాటిల్స్ పెట్టి, యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆపరేషన్ తరువత ఆవు క్షేమంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలకం చెరువు పశువైద్యాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పశువైద్య సిబ్బంది శివ, శ్రీరాములు, ప్రవీణ్, జంబన్న బాబు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సమరానికి సన్నద్ధం కండి

## పార్టీ శ్రేణులకు బిజెపి పిలుపు

**మాడుగుల డిసెంబరు 25 జయ జయహే**

త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు అందుకు సన్నద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుట్ట గంగయ్య, చల్లా సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మాడుగుల పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఉన్న నాయకులు కార్యకర్తలు ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని, అన్ని వార్డులకు ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా ప్రధాన మధ్య ఉంటూ వారితో మమేకమై పని చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంగ బలం అర్థబలం ఎంత అవసరమని వాటిని తట్టుకునే విధంగా తగు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా మండలంలో ఎన్ని పంచాయతీల్లో పోటీ చేయగలం ఎన్ని వార్డులు ఎన్ని ఎంపీటీసీ స్థానాలు గెలుపొందగలం అన్నదానిపై ఒక సమీక్ష జరుపుకోవాలని మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని గ్రామాలు వారిగా కార్యకర్తలను నాయకులను సమర్థం చేసే విధంగా చర్య చేపట్టాలన్నారు. కూటమి ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగుతాయని కాబట్టి సీట్లు పంపకాల్లో మన పార్టీకి కేటాయిస్తారో చూసి అందుకు తగ్గట్టు కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ ప్రతి వార్డులను పార్టీ ఉనుకుని కాపాడుకునే విధంగా కార్యకర్తల నాయకులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాడుగుల కేకోటపాడు మండల పార్టీ అధ్యక్షులు స్వామి అమ్మాజీ తోపాటు కార్యకర్తలు కూడా మాట్లాడారు. ఇంకా ఈ సమావేశంలో దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షురాలు అవగడ్డ సత్యవేణి, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com